సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 368 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 24-03-2026

★హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

★'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే అంశంపై ప్రసంగించారు.

★ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు.

★1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

★ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు.

★అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

## అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల

# బ్యాలెన్స్ కోల్పోయాను

**ఐఎస్బీ, విమానాశ్రయం.. హైదరాబాద్‌కు కొత్త రూపు**

**అభివృద్ధి చేసినా.. రాజకీయంగా ఎదురుదెబ్బలు**

**అమరావతి, పోలవరం.. ఏపీకి జీవనాధారాలు**

**సంపద సృష్టితో పాటు.. సమాజ సేవ ముఖ్యం**

**భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించాను**

హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే అంశంపై ప్రసంగించారు. ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. మిగతా 2లో



## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..



❄ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్

❄ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది.

❄రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, మిగతా 2లో

## వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ సీఎం కాకుండా అడ్డుకునే సత్తా కూటమికి లేదు



⌘2029 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకునే సత్తా కూటమి ప్రభుత్వానికి లేదని మాజీ మంత్రి కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు.

⌘దొంగ వాగ్దానాలతోనే చంద్రబాబు అధికారంలోకి వచ్చారని అన్నారు.

⌘ఎన్టీఆర్ జిల్లా జొన్నపాడులో జరిగిన పార్టీ కార్యక్రమంలో కొడాలి నాని వ్యాఖ్యానించారు

2029 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకునే సత్తా కూటమి ప్రభుత్వానికి లేదని మాజీ మంత్రి కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందే

# ఓటరు లిస్టును దగ్గర పెట్టుకుని గుర్తించాలి

**ఎస్ఐఆర్ పై దృష్టి పెట్టాలి**

- మన ఓట్లు తొలగించకుండా జాగ్రత్త పడాలి
- డిజిటలైజేషన్ పై ఫోకస్ పెట్టాలి
- కమిటీల నియామకం, పేర్ల నమోదులో వేగం పెంచాలి
- వీలైనంత ఎక్కువ మందిని కమిటీల్లో భాగస్వామ్యం చేయాలి
- ఐడీ కార్డులిచ్చే ప్రక్రియ మొదలైంది
- స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు నేతలు స్పందించాలి



వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ సమన్వయకర్తలు, పార్లమెంటు పరిశీలకులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా 2లో

## నేను హత్య మీద మాట్లాడితే YCP ఆస్తులు అంటుంది



నాకు ఆస్తులు ఎజెండా కాదు .. ఆస్తుల కోసం రాజకీయం చేయట్లేదు - వైఎస్ షర్మిలా రెడ్డి

విజయమ్మ లేఖ మీద సమాధానం జగన్ చెప్పే దమ్ములేక , YCP నేతలతో మాట్లాడిస్తున్నారు - వైఎస్ షర్మిల రెడ్డి

YCP సైతాన్లు , కుక్కలు మొరుగుతున్నాయి అనుకుంటాను - వైఎస్ షర్మిల రెడ్డి

విశాఖ లో నేను ఆస్తుల గురించి మాట్లాడలేదు మిగతా 2లో

## వంటగ్యాస్ లభ్యతపై ప్రజలు ఆందోళన చెందొద్దు

# కొరతను అధికమించే చర్యలు

**వాట్సప్ గవర్నెర్స్ సేవలను ప్రజలు సద్వినియోం చేసుకోవాలి.**

●పర్యావరణ హితమైన ఇండక్షన్ స్టవ్స్,పైప్ గ్యాస్ పై ప్రజల్లో అవగాహనకు కృషి

●అకాల వర్షాలకు రైతులు నష్టపోకుండా ముందస్తు అలెర్ట్ సందేశాలతో హెచ్చరించాం

●అకాల వర్షాల పంటనష్టం అంచనాలను ఈనెల 26కు పూర్తి చేసి 31లోగా కలెక్టర్లు ప్రభుత్వానికి నివేధికలు పంపాలి.

●మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.



అమరావతి,23 మార్చి:మధ్యప్రాశ్చ్యంలో యుద్ధవాతావరణ నేపథ్యంలో గ్యాస్ లభ్యతలో అసమానతలు పెరిగాయని అయితే వంట గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ మిగతా 2లో

# ఇక చర్చలకు తావులేదు..

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్ సంచలన ప్రకటన చేసింది.



అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికాతో చర్చలు జరపడం అనేది ఇక "ముగిసిపోయిన అధ్యాయం" మిగతా 2లో

## ఇరాన్ యుద్ధానికి ఉత్తమ ఔషధం అదే: డబ్ల్యూహెచ్ఓ చీఫ్

మధ్యప్రాచ్యంలో యుద్ధం అత్యంత ప్రమాదకరమైన దశకు చేరుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆందోళన వ్యక్తం చేశారు.




మధ్యప్రాచ్యంలో యుద్ధం అత్యంత ప్రమాదకరమైన దశకు చేరుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్.. లేకపోతే ?

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు భారీ వార్నింగ్ ఇచ్చారు.

వచ్చే 48 గంటల్లోగా హర్మూజ్ జలసంధిని తెరిచి వాణిజ్య రవాణాకు ఎటువంటి అవాంతరాయం కలగకుండా చూడాలన్నారు.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు భారీ వార్నింగ్ ఇచ్చారు. వచ్చే 48 గంటల్లోగా హర్మూజ్ జలసంధిని తెరిచి వాణిజ్య రవాణాకు ఎటువంటి అవాంతరాయం మిగతా 2లో

## రాయలసీమ మీద చంద్రబాబుకు ఎందుకంత ద్వేషం?'



❖రాయలసీమ ఎత్తిపోతలను చంద్రబాబు ఆపేయడం దుర్మార్గమన్నారు మాజీ మంత్రి శైలజానాథ్.

❖రాయలసీమ మీద చంద్రబాబుకు ఎందకంత ద్వేషం అని ప్రశ్నించారు.

❖' వైఎస్ జగన్ రూ. 900 కోట్లతో 90 శాతం ఆల్రెడీ పనులు పూర్తి చేశారు.

రాయలసీమ ఎత్తిపోతలను చంద్రబాబు ఆపేయడం దుర్మార్గమన్నారు మాజీ మంత్రి శైలజానాథ్. రాయలసీమ మీద చంద్రబాబుకు ఎందకంత ద్వేషం అని ప్రశ్నించారు. మిగతా 2లో

## హామీ నెరవేర్చా.. శెట్టి బలిజలకు

# అండగా ఉంటా

➤రాష్ట్రంలో శెట్టి బలిజలందరికీ తాను అండగా ఉంటానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

➤సోమవారం శెట్టిబలిజల ఆరాధ్యదైవం, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు, సంఘ సంస్కర్త అయిన దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా విశాఖ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

➤గత ప్రభుత్వ హయాంలో బీసీలను.. ముఖ్యంగా శెట్టిబలిజలను టార్గెట్ చేసి వేధించారని ఆరోపించారు.

➤యువగళం పాదయాత్రలో తనను కలిసిన శెట్టిబలిజ సోదరులు.. దొమ్మేటి జయంతిని రాష్ట్ర పండుగగా చేయాలని కోరారని, ప్రజా ప్రభుత్వంలో వారికిచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు.

➤నేడు దొమ్మేటి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు.

**వైసీపీ పాలనలో దాడులు.. మేం అండగా నిలిచాం**

**అక్కడే బర్మా మేయర్ గా సేవలందించారు**



రాష్ట్రంలో శెట్టి బలిజలందరికీ తాను అండగా ఉంటానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. సోమవారం శెట్టిబలిజల ఆరాధ్యదైవం, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు, సంఘ సంస్కర్త అయిన దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా విశాఖ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో బీసీలను.. ముఖ్యంగా శెట్టిబలిజలను టార్గెట్ చేసి వేధించారని ఆరోపించారు. యువగళం పాదయాత్రలో తనను కలిసిన మిగతా 2లో

## ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌తో పరిశ్రమల హబ్‌గా విశాఖ ప్రాంతం



▸▸ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు.

▸▸ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు.

ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, మిగతా 2లో

# ఇక చర్చలకు తావులేదు..

అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తేల్చి చెప్పారు. గతంలో వాషింగ్టన్‌తో జరిపిన చర్చలు తమకు కేవలం విశ్వాసఘాతుకం, చేదు అనుభవాన్ని మాత్రమే మిగిల్చాయని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇకపై అమెరికాతో ఎలాంటి రాయబారాలకు ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు.గతంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగడాన్ని ప్రస్తావిస్తూ అరాగ్చీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన మాటపై నిలబడే నైజం అమెరికాకు లేదని, కేవలం మోసపూరిత ధోరణి ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న 48 గంటల గడువులు, అల్టిమేటం వంటి బెదిరింపులకు ఇరాన్ లొంగిపోదని ఆయన స్పష్టం చేశారు. తమ దేశ ప్రయోజనాల పరిరక్షణకు ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికైనా సిద్ధమని హెచ్చరించారు.దౌత్యపరమైన మార్గాలు మూసుకుపోయాయని ఇరాన్ ప్రకటించడంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకుంటున్నాయి. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష సైనిక ఘర్షణకు దారితీయవచ్చని అంతర్జాతీయ పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రపంచ రాజకీయాలపై, ముఖ్యంగా చమురు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు.

## ఇరాన్ యుద్ధానికి ఉత్తమ ఔషధం అదే: డబ్ల్యూహెచ్ఓ చీఫ్

ఇరాన్‌లోని నతాన్జ్ అణు కేంద్రం, ఇజ్రాయెల్‌లోని దిమోనా అణు సదుపాయం ఉన్న నగరంపై దాడులు జరిగినట్లు వచ్చిన నివేదికలతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనలపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) దర్యాప్తు చేస్తోందని టెడ్రోస్ తెలిపారు. ప్రస్తుతానికి రేడియేషన్ స్థాయుల్లో ఎలాంటి అసాధారణ పెరుగుదల నమోదు కాలేదని నివేదికలు చెబుతున్నా, అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పు సృష్టిస్తుందని హెచ్చరించారు. అన్ని పక్షాలు అత్యంత సైనిక సంయమనం పాటించాలని, శాంతే ఉత్తమ ఔషధమని పిలుపునిచ్చారు. యుద్ధం శాంతిని తీసుకురాదని, రాబోయే తరాలకు ద్వేషించడానికి కొత్త కారణాలను మాత్రమే నేర్పుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అణు ప్రమాదాలు సంభవిస్తే స్పందించేందుకు ఇప్పటికే 13 దేశాల్లో తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను ధ్వంసం చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. అందులోనూ మొదట అతిపెద్ద ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకుంటామని తన సోషల్ మీడియా పోస్టులలో స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరాన్ నౌకాదళం, వాయుసేనతో పాటు యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థలను నిర్వీర్యం చేశామని, తమ సైనిక లక్ష్యాలకు దగ్గరగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, హర్మూజ్ జలసంధి తెరిచే ఉందని, కానీ శత్రుదేశాలకు మాత్రం ప్రవేశం లేదని ఇరాన్ కౌంటర్ ఇచ్చింది.

## ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్.. లేకపోతే ?

కలగకుండా చూడాలన్నారు. లేకపోతే యుఎస్ఏ సంయుక్త రాష్ట్రాలు గతంలో ఎన్నడూ చూడని విధంగా దాడి చేస్తాయని తెలిపారు.పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమై నాలుగు వారాలు గడుస్తున్నా ఉద్రిక్తతలు ఇంకా చల్లారడం లేదు కాదు కదా మరింత పెరుగుతున్నాయి. నిన్న( శనివారం) ఇరాన్ తన ప్రాంతానికి 4వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్సియా దీవిలోని అమెరికా స్థావరంపై దాడి చేసి అందరిని షాక్‌కు గురిచేసింది. దీంతో ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి.తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. " 48 గంటల్లోగా ఇరాన్ హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే అమెరికా ఆ దేశంలోని అన్ని పవర్ ప్లాంట్లపై దాడికి తెగబడుతుంది. వాటిలో అతిపెద్దదానిపై మట్నదటగా దాడి చేస్తుంది". అని తన ట్రూత్ పోస్టులో రాసుకొచ్చారు.అయితే నిన్న ట్రంప్ యుద్ధంపై భిన్నంగా స్పందించారు. అమెరికా యుద్ధం విషయంలో ఇదివరకే తన లక్షాలను చేరుకుందని కనుక సైనిక చర్యను తగ్గించే విషయంలో ఆలోచిస్తున్నామన్నారు. కాగా ఈ రోజు మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు.

## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ సీఎం కాకుండా అడ్డుకునే సత్తా కూటమికి లేదు

దొంగ వాగ్ధానాలతోనే చంద్రబాబు అధికారంలోకి వచ్చారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జొన్నపాడులో జరిగిన పార్టీ కార్యక్రమంలో కొడాలి నాని వ్యాఖ్యానించారు'వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పరని ప్రజలకి తెలుసు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుంది. సూపర్-6 అంటూ సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. దొంగ వాగ్ధానాలతోనే చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. వైఎస్ జగన్ అన్ని హామీలను అమలు చేశారని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కాలర్ ఎగరేసుకుని చెబుతారు. 2029లో వైఎస్ జగన్‌ను ప్రజలు గెలిపిస్తారు.ఏపీ ప్రజలకు వైఎస్ జగన్ విలువ తెలిసింది. జగన్‌ను వదులుకున్నామని ప్రజలు బాధపడుతున్నారు. జగన్ ఉంటేనే తమకు మంచి జరుగుతుందని పేదలు భావిస్తున్నారు. జగన్‌ను సీఎం కాకుండా అడ్డుకునే సత్తా కూటమికి లేదు. కావాలనే వైఎస్ జగన్‌పై నిందలు మోపుతున్నారు. తండ్రి చనిపోతే తండ్రి ఆస్తిలో వాటాలు ఇచ్చే వారిని చూశాం. తన సొంత ఆస్తిలో కూడా వాటాలు ఇచ్చిన వ్యక్తి జగన్. వైఎస్ జగన్‌పై దారుణంగా మాట్లాడుతున్నారు. జగన్ ఎప్పుడూ చెల్లెళ్ల గురించి తప్పుగా మాట్లాడలేదు. లడ్డూ విషయంలో దేవుడు కూటమికి మొట్టికాయలు వేశాడు'అని వ్యాఖ్యానించారు.

## రాయలసీమ మీద చంద్రబాబుకు ఎందుకంత ద్వేషం?'

సోమవారం, మార్చి 23వ తేదీ తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన శైలజానాథ్.. ' వైఎస్ జగన్ రూ. 900 కోట్లతో 90 శాతం ఆర్డీఎస్ పనులు పూర్తి చేశారు. మిగతా పనులు చేయకుండా చంద్రబాబు అన్యాయం చేశారు. తెలంగాణాకు మేలు చేసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. ఆల్మట్టి నిర్మాణంతో ఇప్పటికే ఏపీకి, రాయలసీమకు అన్యాయం జరిగింది. ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే చంద్రబాబు చోద్యం చూస్తున్నారు. పోలవరంలో వంద టీఎంసీల కంటే తక్కువ నీటిని నిల్వ చేస్తున్నారు. రాష్ట్రమంతటా నీటి కొరత ఏర్పడుబోతోంది. రాయలసీమకు అన్ని విధాలా అన్యాయం చేస్తున్నారు. ఏయిమ్స్, గ్రామీణ బ్యాంకు, హైకోర్టు, స్టీల్ ప్లాంట్ వంటివన్నిటినీ చంద్రబాబు తరలించుకుపోయారు. రాయలసీమ మీద చంద్రబాబుకు ప్రేమ లేదనటానికి ఇదే నిదర్శనం. అసలు చంద్రబాబు రాయలసీమకు ఏం న్యాయం చేశారో చెప్పాలి?, వెలిగొండ ప్రాజెక్టు క్రెడిట్ ని కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేశారు. చంద్రబాబుకు రైతులన్నా ప్రాజెక్టులన్నా ఎందుకంత ద్వేషం?, పొరుగు రాష్ట్ర సీఎం వద్దన్నారని రాయలసీమ లిఫ్టును ఆపటం ఏంటి?, తెలంగాణ, కర్నాటక అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఆపాలి' అని డిమాండ్ చేశారు.

## ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌తో పరిశ్రమల హబ్‌గా విశాఖ ప్రాంతం

రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని ఆయన అభివర్ణించారు.ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరగనుందని మంత్రి అనగాని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6 వేల ఉద్యోగాలు క్యాప్టివ్ పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.

# అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను

అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

బంజరు భూమి నుంచి భాగ్యనగరంగా...

1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు. అప్పట్లో సైబరాబాద్ ప్రాంతం మొత్తం పాములు, ముళ్లపొదలతో నిండిన బంజరు భూమి అని, అక్కడ హైటెక్ సిటీ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ మొదట వెనుకాడిందని చెప్పారు.అయితే, వారిని ఒప్పించి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో కేవలం 15 నెలల్లోనే ఆ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశామని వివరించారు. ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి, కేవలం 10 నిమిషాల అపాయింట్‌మెంట్‌లో 45 నిమిషాల పాటు చర్చించి, భారతీయుల ప్రతిభను వివరించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పించానని, ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోందని అన్నారు.హైదరాబాద్‌కు ఐఎస్‌బీని తీసుకురావడానికి తాను పడిన శ్రమను చంద్రబాబు వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ముంబై, బెంగళూరు, చెన్నైలలో ఐఎస్‌బీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలియగానే, తాను వెంటనే వారిని సంప్రదించి హైదరాబాద్‌కు ఆహ్వానించానని తెలిపారు. వారిని ఒప్పించడానికి తన మంత్రివర్గ సహచరులను విమానాశ్రయానికి పంపి, తానే స్వయంగా వారికి అల్పాహారం వడ్డించానని గుర్తు చేసుకున్నారు. మిగతా నగరాలు ఇచ్చే ఆఫర్ల కన్నా "బెస్ట్ ప్లస్ వన్" ఇస్తానని ఒక్క మాటతో హామీ ఇచ్చానని, తన చిత్తశుద్ధిని నమ్మి వారే హైదరాబాద్‌లో ఐఎస్‌బీ ఏర్పాటుకు ముందుకొచ్చారని చెప్పారు. అలాగే, చిన్నగా ఉన్న బేగంపేట విమానాశ్రయానికి ముందుగా ట్రాఫిక్ పెంచి, ఆ తర్వాత 5,000 ఎకరాల్లో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా నిర్మించామని తెలిపారు.ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని చంద్రబాబు అన్నారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్ అభివృద్ధికి ఎన్నో పనులు చేసినా, 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని అంగీకరించారు. "అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను. కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది" అని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల తర్వాత 2014లో అధికారంలోకి వచ్చినా, రాష్ట్ర విభజన తర్వాత మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. 2019లో మరోసారి ఓటమి ఎదురైందని, ఈ అనుభవాలు తనను మరింత రాటుదేల్చాయని తెలిపారు.

విభజన తర్వాత.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా

2024లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇప్పుడు తన ముందున్న ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని, దానిని తిరిగి పునర్నిర్మించే పనిలో ఉన్నానని చెప్పారు. గత 21 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని వివరించారు. గూగుల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో భారీ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయని, అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. విజన్ 2047 డాక్యుమెంట్ సిద్ధం చేశామని, వచ్చే 15 ఏళ్ల పాటు ఏటా 15% వృద్ధి రేటు సాధించి, 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు.అమరావతి కేవలం రాజధాని కాదని, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని, ఇప్పుడు మళ్లీ పనులు వేగవంతం చేశామని తెలిపారు. "అమరావతిని హైదరాబాద్ ప్లస్ సిటీగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నివాసయోగ్య నగరాల్లో ఒకటిగా నిర్మించి తీరుతా" అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ మరమ్మతులు పూర్తిచేసి, వచ్చే ఏడాదికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.పారిశ్రామికవేత్తలు సంపద సృష్టితో పాటు సామాజిక బాధ్యతను కూడా విస్మరించవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాను గతంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీ3) మోడల్‌ను ప్రోత్సహించానని, ఇప్పుడు సమాజంలోని అసమానతలను తగ్గించడానికి మోడల్‌ను ముందుకు తెస్తున్నానని చెప్పారు. **MBK 10-20**' అనే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నానని, అంటే "మార్గదర్శి-బంగారం" అని అర్థమని వివరించారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10% మంది, అట్టడుగున ఉన్న 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. డబ్బు ఇవ్వడమే కాకుండా, వారికి మార్గనిర్దేశం చేసి చేయూతనివ్వడం ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని హితవు పలికారు.జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# హామీ నెరవేర్చా.. శెట్టి బలిజలకు అండగా ఉంటా

శెట్టిబలిజ సోదరులు.. దొమ్మేటి జయంతిని రాష్ట్ర పండుగగా చేయాలని కోరారని, ప్రజా ప్రభుత్వంలో వారికిచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. నేడు దొమ్మేటి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు.బ్రిటిష్ వారి పాలనలో సాధారణ వ్యక్తిగా బర్మాకు వలస వెళ్లిన ఆయన.. షిప్పింగ్ వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. అక్కడే బర్మా మేయర్ గా సేవలందించారని గుర్తు చేసుకున్నారు. శెట్టిబలిజల కష్టాలను చూసి.. వారిలో చైతన్యాన్ని నింపేందుకు శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పిల్లల కోసం స్కూళ్లు, నైట్ స్కూళ్లు ప్రారంభించారని తెలిపారు. ఆ తర్వాత ఇండియాకు తిరిగివచ్చి బోడసకుర్రు జమీందార్ గా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, అంతేకాక స్కూళ్లు, కాలేజీలు, లైబ్రరీల కోసం తన సొంతభూములు, నిధులు విరాళాలుగా ఇచ్చారని గుర్తుచేశారు. రానున్న ఆరునెలల్లో బోడసకుర్రులో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, శెట్టిబలిజల కోసం రాష్ట్రమంతటా కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని నారా లోకేష్ ప్రకటించారు. అలాగే బోడసకుర్రు బ్రిడ్జికి దొమ్మేటి పేరు పెట్టే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.శెట్టిబలిజల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలను, ముఖ్యంగా శెట్టిబలిజలను లక్ష్యంగా చేసుకుని వెంటపడి వేధించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభకు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న ఆరు నెలల్లో బోడసకుర్రులో దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, శెట్టిబలిజల కోసం రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని కీలక ప్రకటన చేశారు.దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం గర్వంగా ఉందని లోకేశ్ అన్నారు. "బ్రిటిష్ పాలనలో బర్మా వలస వెళ్లిన శెట్టిబలిజలలో దొమ్మేటి ఒకరు. సాధారణ వ్యక్తిగా వెళ్లి, షిప్పింగ్ వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదిగి షిప్‌లకు ఓనర్ అయ్యారు. ఆ తర్వాత బర్మాకు మేయర్‌గా సేవలు అందించారు. అక్కడి శెట్టిబలిజల కష్టాలు చూసి, వారిలో చైతన్యం నింపేందుకు శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేశారు. విద్య విలువను గుర్తించి పిల్లల కోసం స్కూళ్లు, నైట్ స్కూళ్లు ప్రారంభించారు. ఆ తర్వాత జన్మభూమికి తిరిగివచ్చి బోడసకుర్రు జమీందార్‌గా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడమే కాక, స్కూళ్లు, కాలేజీలు, లైబ్రరీల కోసం తన సొంత భూములు, నిధులు విరాళంగా ఇచ్చారు" అని ఆయన స్మరించుకున్నారు.యువగళం పాదయాత్రలో శెట్టిబలిజ సోదరులు తనను కలిసి దొమ్మేటి జయంతిని ప్రభుత్వ పండుగగా చేయాలని కోరారని, ప్రజా ప్రభుత్వం రాగానే ఆ మాట నిలబెట్టుకున్నానని లోకేశ్ తెలిపారు. పాదయాత్ర సమయంలోనే దొమ్మేటి గొప్పతనం పూర్తిగా తెలుసుకున్నానని, మద్యం షాపుల్లో 10 శాతం శెట్టిబలిజలకు కేటాయిస్తామన్న హామీని కూడా నెరవేర్చామని గుర్తుచేశారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం కల్లుగీత ఫెడరేషన్, ఆదరణ పథకాలతో కార్మికులను ఆదుకుంటే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం 'జె-బ్రాండ్స్'తో వారి జీవితాలను దెబ్బతీసిందని విమర్శించారు."గత ఐదేళ్లలో బీసీలపై వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది. తన అక్కను ఎందుకు వేధిస్తున్నావని అడిగినందుకు అమర్నాథ్ గౌడ్ అనే కుర్రాడిపై పెట్రోల్ పోసి తగలబెట్టారు. పల్నాడులో తమకు జై కొట్టలేదని తోట చంద్రయ్యను కిరాతకంగా చంపేశారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను హతమార్చారు. మేం ఆ బాధితుల కుటుంబాలకు అండగా నిలిచాం. నందం సుబ్బయ్య బిడ్డలను, అమర్నాథ్ గౌడ్ సోదరిని చదివిస్తున్నాం. తోట చంద్రయ్య బిడ్డకు పది రోజుల్లో ఉద్యోగం ఇస్తాం" అని లోకేశ్ భరోసా ఇచ్చారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని అన్నారు.బోడసకుర్రు బ్రిడ్జికి దొమ్మేటి వెంకటరెడ్డి పేరు పెట్టే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని లోకేశ్ హామీ ఇచ్చారు. చెట్టు పైనుంచి పడిన గీత కార్మికులను ఆదుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ ముతుకుమిల్లి భరత్, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, బండారు సత్యనారాయణమూర్తి, వెలగపూడి రామకృష్ణ బాబు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.సీఎం తెలంగాణ పరువు తీస్తున్నాడు.

# ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందే ఓటరు లిస్టును దగ్గర పెట్టుకుని గుర్తించాలి

ఈ సందర్భంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై పార్టీ శ్రేణులంతా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పక్క రాష్ట్రాల్లో లక్షల ఓట్లను తొలగించేస్తున్నారని, మన పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా ముందే జాగ్రత్త వహించి సిద్ధం కావాలన్నారు. డిజిటలైజేషన్ పై ఫోకస్ పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంకా ఏమన్నారంటే..."పార్టీ కమిటీల నియామకం గురించి, ఐడీ కార్డుల ప్రింటింగ్, కంప్యూటరైజ్ చేయడం, పార్టీ టోటల్ నెట్వర్క్ బిల్డ్ చేయడం, ట్రీమ్ లైన్ గురించి అధినేత జగన్ గారు రివ్యూ చేశారు. ఎస్ఐఆర్ మీద, పార్టీ కార్యక్రమాల్లో నియోజకవర్గ కోఆర్డినేటర్లు ముఖ్య నాయకులతో సమీక్షించారు. వచ్చే నెల 15వ తేదీ నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రారంభమవుతోంది. ఇది చాలా కీలకం. తమిళనాడులో ఏకంగా కోటీ 40 లక్షల ఓట్ల వరకు తీసేశారని వార్తల్లో చూస్తున్నాం. పశ్చిమబెంగాల్, బిహార్ రాష్ట్రాల్లోనూ 40 లక్షలు, 50 లక్షల వరకు తీసేశారని తెలుస్తోంది. ఈ ఎస్ఐఆర్ రాకముందు కూడా మన రాష్ట్రంలో లక్షల ఓట్లు తీసేశారు. 2019లో జగన్ గారు గట్టిగా పోరాడితే కొంత వరకు తగ్గారు. ఇప్పుడు ఎస్ఐఆర్ కు అందరూ తయారు కావాలి. గ్రామాల్లో మీటింగులు పెట్టుకుని చర్చించాలి. సోషల్ మీడియా ప్లాట్ ఫాంలు బిల్డ్ చేసుకోవాలి. ప్రతి బూత్ కూ కచ్చితంగా యాక్టివ్ గా ఉన్న వారిని సెలెక్ట్ చేయాలి. లేటెస్ట్ లిస్టు పెట్టుకుని దాని ప్రకారం ఆ ఇంట్లో వాళ్లు ఎక్కడున్నారు, బయట ఉన్నారా, ఎప్పటి నుంచి ఉన్నారు, అనేది గుర్తించాలి. మన ఓట్లు తీయించే ప్రయత్నం చేస్తారు. అధికారంగా మనం చేయగలిగింది ఏమీ లేకపోయినా, ఓటర్లను గుర్తించడం, మ్యాపింగ్ చేసుకోవడం వెంటనే జరగాలి. బీఎల్ఓ ల ద్వారా మనకు తెలియకుండానే ఫామ్ 6, 7 తెచ్చి పెడతారు. టెక్నికల్ గా అవగాహన కలిగి ఉండాలి. అందరితో మాట్లాడాలి. రిటైర్డ్ ఆఫీసర్ గానీ, అనుభవం ఉన్న వారితో మాట్లాడాలి. గతంలో పని చేసిన వారిని సంప్రదించాలి. వారం రోజుల్లో స్క్రీనింగ్ అరేంజ్ చేస్తాం, జూన్, జూలైనాటికి ఏడాది అవుతోంది. ఇందుకు సంబంధించి జగన్ గారే అందరికీ చెప్పారు. ఫాలో అప్ యాక్షన్ జరుగుతోంది. స్ట్రక్చరింగ్ చేయడం మొదలు పెట్టాం. బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ మొదలు పెట్టాం. ట్రైనింగ్ ఇచ్చాం. ఐడీ కార్డులు ఇవ్వడానికి ఈ ప్రక్రియ అంతా పూర్తి కావాల్సి ఉంటుంది. ఇన్సూరెన్స్ విషయంలో అందరికీ మంచి జరిగేలా జగన్ గారు నిర్ణయం తీసుకుంటారు.కమిటీల నియామకం వేగంగా పూర్తయింది. ఈ కమిటీల్లోకి వీలైనంత ఎక్కువ మందిని భాగస్వామ్యం చేయాలన్నది వైఎస్ జగన్ గారి ఆలోచన. ఆ మేరకు అవసరమైతే కమిటీలు పెంచుకోవచ్చు. క్రియాశీలకంగా ఉన్న చోట, బలం ఉన్న చోట వీలైనంత ఎక్కువ మందిని తీసుకోవాలి. అప్పుడే మనం బలంగా తయారవుతాం. ఎన్నికలు వచ్చేసరికి బలమైన నెట్వర్క్ తయారవుతుంది. పార్లమెంటు పరిశీలకులు క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం తయారు చేసుకోవడానికి ఇది దోహదం చేస్తుంది. సెంట్రల్ ఆఫీసుకు, మీకు సమన్వయం చేస్తూ సెక్రటరీలు పని చేస్తారు. ఇబ్బందులు ఏవైనా ఉంటే వారితో మాట్లాడి షార్ట్ అవుట్ చేసుకోవాలి. పార్లమెంటు పరిశీలకులు తమ బాధ్యత కచ్చితంగా నిర్వర్తించాలి. 12 లక్షలకు పైగా డిజిటలైజేషన్ లక్ష్యంగా పెట్టుకున్నాం. వెరిఫికేషన్ పూర్తి కావాల్సి ఉంది. ఇందుకోసం పేరు, ఫొటోలు ఇచ్చే ప్రక్రియ వేగంగా జరగడం లేదు.

# వంటగ్యాస్ లభ్యతపై ప్రజలు ఆందోళన చెందొద్దు కొరతను అధికమించే చర్యలు

శాఖామాత్యులు కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.ఉండవల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు అంశాలపై దిశానిర్దేశం చేసిన వివరాలను మంత్రి పార్థసారథి ఏపీ సచివాలయం ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భాంగా మంత్రి మాట్లాడుతూ గ్యాస్ కొరతను అధిగమించడానికి ప్రత్యామ్నాయ మార్గాలైన ఇండక్షన్ స్టవ్ లు, పైప్ లైన్ గ్యాస్ కనెక్షన్లు పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారన్నారు. ఇండక్షన్ స్టవ్ లను వాడేలా చేయడం,కంపెనీలు వాటి ఉత్పత్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు.పైప్ లైన్ గ్యాస్ సరఫరా విధానాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పైప్ లైన్ గ్యాస్ కోసం పైప్ లైన్ల ఏర్పాటుకు నిబంధనల పాటిస్తూ 24 గంటల్లో అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారన్నారు. ఎందుకంటే పైప్ లైన్ గ్యాస్ సరఫరాకు తక్కువ వ్యయం అవుతుందని,కాలుష్యం కూడా తగ్గుతుందని, సిలిండర్ గ్యాస్ తో పోల్చితే ధర కూడా తక్కువ ఉంటుందని వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా వంట గ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందుగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ)టూల్స్ ద్వారా 57 రకాల అప్డేట్స్ ఇచ్చామని దీంతో రైతులు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించడంతో నష్టం తీవ్రత తగ్గిపోయిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.ఉదాహరణకు మిర్చి కళ్లాల్లో ఆరబెట్టిన రైతాంగం మెసేజ్ అలెర్ట్ ల ద్వారా జాగ్రత్తపడి టార్పాలిన్ పట్టాలు కప్పి మిర్చి తడిచిపోకుండా కాపాడుకోగలిగారన్నారు.అలాగే హార్వేస్ట్ కూడా వేగంగా చేసి గోదాములకు సరుకును తరలించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.అకాల వర్షాల పంటనష్టం అంచనాలను ఈనెల 26 నాటికి పూర్తి ఆవివరాలను ఈనెల 27 నుండి 29 వరకూ రైతు సేవా కేంద్రాల్లో డిస్ప్లే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు.ఈనెల 31 నాటికి పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలక్టర్లను సియం ఆదేశించినట్టు వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక సమాచారం మేరకు 13 వేల మంది వ్యవసాయ రైతులు,1800 మంది ఉద్యానవన రైతులు అకాల వర్షాలతో నష్ట పోయారని తెలుస్తోందని,9981 హెక్టార్లలో వ్యవసాయ,1381 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం జరిగిందన్నారు.పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. మొక్క జొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు.

# నేను హత్య మీద మాట్లాడితే YCP ఆస్తులు అంటుంది

నేను మాట్లాడింది వివేకా హత్య మీద ఆస్తులు ఆస్తులు అని పదే పదే మాట్లాడింది **YCP** మాత్రమే ఒకే అబద్ధాన్ని వంద సార్లు చెప్తే అది నిజం అవుతుంది అని ్జూ భ్రమ పడుతుంది కానీ నిజం ఎప్పుడు దాగదు అబద్ధాన్ని నిజం అని చెప్పాలని చూస్తే పైన దేవుడు ఉన్నాడు వివేకా హత్య ను అవినాష్ రెడ్డి తప్పుదారి పట్టించాడు గుండెపోటు కట్టుకథ అవినాష్ సృష్టి ఇదే గుండెపోటు కట్టుకథ ను సునీత మీద నెట్టాలని చూశారు ఇదే నిజాన్ని నేను ఆ రోజు ప్రెస్ మీట్ లో చెప్పాను నేను హత్య అంటే ..్జూ ఆస్తులు అంటుంది వివేకా హత్య మీద సమాధానం చెప్పే దమ్ము్జూ లేదు ఉదయం 7 గంటల నుంచి వివేకా గుండెపోటు అని సాక్షిలో ఎందుకు నడిపారు చెప్పలేదు నిజం ఏంటో చెప్పాల్సింది జగన్ , భారతి వీళ్ళు చెప్పలేక నా మీద అపనిందలు వేస్తున్నారు నేను , సునీత చంద్రబాబు తో చెయ్యి కలిపాం అని సృష్టించారు నా పోరాటం ఆస్తులు కాదు నా ఆరాటంలో ఆస్తుల అంశం అజెండా గా లేదు ఆస్తులే నాకు ముఖ్యం అనుకుంటే నేను తెలంగాణలో పార్టీ పెట్టలేదు ఆస్తుల కోసం కోర్టుకి వెళ్ళింది నేను కాదు మీఖ నను నేను బహిర్గత పరచలేదు చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ గా మారాల్సిన అవసరం లేదు జగన్ లాగా నాకు స్వార్ధ రాజకీయాలు నాకు తెలియదు వేరే వాళ్ల ఆస్తులు అనుభవించాల్సిన దుస్థితి నాకు పట్టలేదు నేను**YSR** ఆశయాలకోసం నడుస్తున్న వ్యక్తిని రాజకీయాల కోసం బీజేపీతో దత్త పుత్రుడుగా నేను మారలేదు **YS** విజయమ్మ **YSR** భార్య **YSR** లో సగం విజయమ్మ లేఖ ద్వారా తన ఆవేదన వ్యక్తం చేసింది ఆస్తులు సగభాగం అని చెప్పింది నలుగురు మనుమలకు సమానంగా ఆస్తి పంపిణీ జరగాలని చెప్పింది ఇది YSR ఆదేశంగా కూడా విజయమ్మ లేఖలో పేర్కొంది నేను రాసింది దేవుడి సాక్షిగా నిజమే అని చెప్పింది ఆస్తుల విషయంలో గోబెల్స్ ప్రచారం చేయొద్దని చెప్పింది ్జూ లో సంస్కారం ఉన్న వాళ్లకు ఎవరికైనా అర్థం అవుతుంది అయినా కూడా మాట్లాడుతున్నారు అంటే కుక్కలు మొరుగుతున్నాయి అనుకుంటా అంతే . విజయమ్మ లేఖ ను కూడా ఫేక్ అంటున్నారు లెటర్ మీద విజయమ్మ సంతకం పెట్టలేదు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు లేఖ నిజం కాకపోతే విజయమ్మ చెప్పేది కదా ? లేఖకు నాకు సంబంధం లేదు అని చెప్పేది కదా ? చెప్పలేదు అంటే లేఖ నిజమే కదా ? లేఖ అబద్ధం అయితే జగన్ సాక్షి రిపోర్టర్ ని పంపి విజయమ్మ బైట్ తీసుకొనే వాడు అలా చేయలేదు అంటే లేఖ నిజమే కదా ? లేఖ మీద జగన్ కి సమాధానం చెప్పే దమ్ములేక , కుక్కలతో మొరిగిస్తున్నాడుజగన్ విశ్వసనీయత కోల్పోయాడు సాక్షిలో ఒక పక్క ్హా= ఫోటో సత్యమేవ జయతే అని పెట్టి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారుడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త అందించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులను ఇకపై ప్రతీ వారం మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో నిర్మాణ పనుల్లో జాప్యం తొలగిపోయి, ఇళ్ల నిర్మాణం వేగవంతం కానుందని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క... ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వీలైనంత త్వరగా తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లింపు బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని, ప్రతి వారం నిధులు విడుదలయ్యేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పుడు ఆ ప్రక్రియను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్‌పై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న విమర్శలను భట్టి విక్రమార్క తిప్పికొట్టారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





**కర్నూలు ప్రతినిధి మార్చి 23 (సీమకిరణం న్యూస్):** అణగారిన వర్గాల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సంఘ సంస్కర్త శ్రీ దొమ్మేటి వెంకట్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.. దొమ్మేటి వెంకటరెడ్డి తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశారని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేదరికం, నిరక్షరాస్యతను దూరం చేసేందుకు విద్య ఒక్కటే మార్గమని నమ్మి, దానికోసం ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. మయన్మార్‌లో వ్యాపారవేత్తగా ఎదిగినా, తన సంపాదనను సమాజ సంక్షేమానికి, పేద విద్యార్థుల చదువులకే వెచ్చించిన మహోన్నత వ్యక్తి అన్నారు. పేద ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయడమే మనం ఆయనకు నివాళులురపించడం అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , బిసి సంక్షేమ అధికారి ప్రసూన, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి కీలకం జనగణన--2027

జనగణన--2027కు పకడ్బందీ సన్నద్ధత

గృహ జాబితా, గృహ జనగణన ప్రక్రియలపై అధికారులకు సమగ్ర శిక్షణ

జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు ప్రతినిధి మార్చి 23 (సీమకిరణం న్యూస్):** దేశాభివృద్ధికి కీలకం జనగణన--2027 అని, అధికారులు గృహ జాబితా, గృహ జనగణన ప్రక్రియలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. సోమవారం జనగణన--2027 తొలి దశలో నిర్వహించనున్న గృహ జాబితా (హౌస్ లిస్టింగ్ ) మరియు గృహ జనగణన కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఫీల్డ్ ట్రైనర్స్ మరియు సంబంధిత అధికారులకు కర్నూలులోని జి. పుల్లయ్య ఇంజినీరింగ్ ఁ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమైనదని, అందువల్ల ప్రతి వివరాన్ని పకడ్బందీగా, ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. 2011లో నిర్వహించిన జనగణనతో పోలిస్తే, ఈసారి పద్ధతులు మరియు సాంకేతిక విధానాలు భిన్నంగా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా, గతంలో భౌతిక (ఫిసికల్ ) ఫారాల ద్వారా వివరాలు సేకరించగా, ప్రస్తుతం పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండడం అత్యవసరమని పేర్కొన్నారు. జనగణన నిర్వహణ కోసం ప్రతి మండల స్థాయిలో ఇద్దరు అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ఈ అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేసే ఎన్యూమరేటర్లకు సమగ్ర శిక్షణ అందించి, వారు ఖచ్చితంగా విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమాలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ఎన్నికల ప్రక్రియతో పాటు జనగణన కూడా అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రక్రియ అని, దీని ద్వారా దేశంలోని ప్రతి పౌరుడి వివరాలను సమగ్రంగా సేకరించి, దేశ అభివృద్ధి రూపకల్పనకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ బరిహ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. జి.వి కృష్ణ, మాస్టర్ ట్రైనర్స్ గోవింద రెడ్డి, సర్వేశ్వర రెడ్డి, షేక్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు ప్రతినిధి మార్చి 23 (సీమకిరణం న్యూస్):** ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరించాలన్నారు. చేయలేదన్నారు.. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా, ఉండాలని పేర్కొన్నారు. రీ–ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుట్టా శివ నీలకంఠకు రంజాన్ శుభాకాంక్షలు





మండల ఐటి వింగ్ అధ్యక్షుడు ముల్లా రఫీ

మురహరి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్

**ఎమ్మిగనూరు, మార్చి 24, (సీమకిరణం న్యూస్) :** ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ బుట్టా ఫౌండేషన్ కార్యాలయంలో గోనెగండ్ల మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగ అధ్యక్షులు గంజహల్లి ముల్ల రఫీక్ మరియు గంజహల్లి నాయకులు నరసింహ ఆచారి, బోయ రమేష్ వేముగోడు మహేష్ రెడ్డి బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ను శాలువాతో సన్మానించి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరస్పరం ఆ లింగనం చేసుకొని, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని హెచ్.బి.యస్ కాలనీ లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి కార్యాలయంలో, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్ , నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్ ఎండి షరీఫ్, యువనాయకులు సోహెల్, బాసీద్ తదితరులు కలిసి కె.ఆర్. మురహరి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించి, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు తినిపించారు. బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ కె.ఆర్. మురహరి రెడ్డి లు వేరు వేరు గా మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం బోధించిన మహత్తర సూత్రాలు మానవాళికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. శాంతి, సహనం, కరుణ, సోదరభావం వంటి విలువలను మన జీవితాల్లో ఆచరించడం ద్వారా సమాజంలో ఐక్యత మరియు సౌభ్రాతృత్వం పెంపొందుతుందని తెలిపారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షను కట్టుదిట్టంగా ఆచరించి, ఆత్మశుద్ధి సాధించి, అల్లాహ్ కృపతో ఆనందంగా పండగను జరుపుకోవడం ప్రతి ముస్లింలకు గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి అని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం మనకు నియమం, నియంత్రణ, సేవా భావం మరియు పరస్పర సహకారం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుందని అన్నారు.

# మండల వైసీపీ ఐటి వింగ్ అధ్యక్షుడుగా గంజిహళ్లి ముల్ల రఫీ ఎన్నిక




PREVIEW ONLY
FOR OFFICIAL USE ONLY

హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నరసింహ ఆచారి, పూర్ణ చంద్ర

**ఎమ్మిగనూరు, మార్చి 23, (సీమకిరణం న్యూస్):** వైసిపి జిల్లా సమన్వయకర్త మాజీ ఎంపీ బుట్టా రేణుకమ్మ, బుట్టా ఫౌండేషన్ అధినేత వైసిపి సీనియర్ నాయకులు బుట్ట నీలకంఠ, వైసిపి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆశీస్సులతో గోనెగండ్ల మండల వైసీపీ ఐటీ వింగ్ అధ్యక్షుడిగా గంజిహల్లి ముల్లా మొహమ్మద్ రఫీని నియమించడం పట్ల, వర్షం వ్యక్తం చేసిన నరసింహ ఆచారి, పూర్ణచంద్ర, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైసీపీ మండల ఐటీ వింగ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం నిజంగా మా గ్రామము తరుపున గర్వకారణం అని,మీ నాయకత్వం, దూరదృష్టి, అంకితభావంతో పార్టీ మరింత బలోపేతం అవుతూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని మేము విశ్వసిస్తున్నామని. ప్రజాసేవ పట్ల మీ నిబద్ధత, కృషి, నాయకత్వ లక్షణాలు మిమ్మల్ని మరింత ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. మీ ప్రతి అడుగు విజయవంతంగా ఉండాలని, ప్రజల ఆశీస్సులతో మీరు మరింత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని మీ వెంటే మేము పార్టీ పునర వైభవానికి పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని, జగన్మోహన్ రెడ్డి, బుట్టా రేణుకమ్మ గెలుపు కొరకు నిరంతరం కృషి చేస్తామని, మీ సేవలు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ మరొక్కసారి హృదయపూర్వక తెలియజేశారు.

# ఎన్నకండ్ల గ్రామంలో మీనీగోకులం షేడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ







**గోనెగండ్ల, మార్చి 23, (సీమకిరణం న్యూస్):** గోనెగండ్ల మండల పరిధిలోని ఎన్నకండ్ల గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పర్యటించారు. గ్రామంలో భగవంత్ రెడ్డి అనే రైతుది 20లక్షల రూపాయలతో మీనీగోకులం షేడ్డును ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాధ్యం అని తెలిపారు. అలాగే గ్రామంలో ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య ఉంది ఆ సమస్యను తోందరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటన్నరి డాక్టర్ నిర్మల్లా దేవి,ఎంపీడీవో మణి మంజరి, డ్యూపీటీ ఎంపీడీవో అనంతసేనా,పీఆర్ ఏఈ శంకర్,ఆర్ డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్,ఏఈ శ్రీనివాస్ రెడ్డి, పలు శాఖల అధికారులు, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య నాయుడు, గ్రామ అధ్యక్షులు భగవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కున్నారు రమణ,బజారి రెడ్డి,టిడిపి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

